# శిరిడి దర్శనం మనకు బోధించేది ఏమిటి ?

## సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్

Regd. 192/2019



# శిరిడి దర్శనం మనకు బోధించేది ఏమిటి ?

మనకి ఒక సామెత ఉన్నది ." సింగడు పోనూ పోయినాడు ,రానూ వచ్చాడు " అని అంటే ప్రయోజనం లేని ప్రయాణమన్న మాట .అలాగాక

శిరిడి దర్శనం ,మహాభాగ్యం అనుకొంటే ,దాని ప్రయోజనము పొందలేకపోవటం మన దురదృష్టం

ఉదా -శిరిడి యాత్ర అంతా సాయిబోధయే .శిరిడి లో కాలుపెట్టగానే మనం దర్శించేది "గురుస్థానం "

అక్కడ సాయినాధుడు నిరంతరం గురుధ్యాన తత్పరులై వుంటారు .ఆ సన్నివేశం "సర్వేశ్వరుడైన నేను ,నా గురువును ఎలా ధ్యానిస్తున్నానో ,నీవు ఆలాగునే నీ గురువును (నన్ను ) ధ్యానించు ".అదే అక్కడ సాయీబోధ .

తరువాత " ద్వారకామాయిని "సందర్శిస్తాం .

అక్కడ శ్రీ సాయబాబా ఆశీనులైన బండ (శిల )ఉంది .అది జడమైనా బాబా సుఖాసీనతతో పవిత్రత పొందింది .అందుకే దానికి నమస్కారం .నమస్కరించి లేవగానే పక్కగా ఒక పెద్దపులి ,ఒక గుర్రం ప్రతిమలు కనిపిస్తాయి . పులి అహంకారం నకు చిహ్నమయితే ,గుర్రం కోరికలకు చిహ్నం .ఆ రెండింటిని ఆ శిలమీద బలిపెట్టమని సాయి ఉవాచ .తరువాత ద్వారకామాయిలో ప్రవేశించేముందు నేలపై " తాబేలు " గురుతు కనిపిస్తుంది . పకృతి తాబేలుకు పైడిప్పను రక్షణ కవచంగా ఇచ్చింది .ఆలాగే ద్వారకామాయి మనకి రక్షణ కవచం .ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తాబేలు డిప్పలో ముడుచుకుని సుఖముగా వుంటుంది .శ్రీ సాయబాబా కూడా నీవు ఇక్కడ వుండగా ఏమీ భయపడవద్దు ,అని అన్నారు గదా అది ఆయన బోధ .

మశీదులో ప్రవేశించగానే అగ్ని (ధుని ) ,గోధుమలు ,నింబారు ,వాయువు అన్నీ అనుభవమవుతాయి .

అవి పంచభూతములకు ప్రత్యక్ష సాక్షులు .పంచభూతముల సాక్షిగా నేను ఇక్కడ ఉన్నాను .జీవి మనుగడ ఆ పంచభూతాల ఆధారంగానే గడుస్తుంది .అవి నా పంచన సదా నివశిస్తుంటాయి .నీ జీవన ప్రదాతను నేను అని సాయి ఉవాచ .అన్నీ తానే సమకూర్చగలనని ద్వారకాధీశుని అభయము .తరువాత సమాధి మందిరం లో " రాజాధిరాజు " గా భాసిస్తారు .

ఉదా - హారతి సమయములో ఫకీరుగా కనిపిస్తారు .ఇక రాత్రివరకు "రాజాధిరాజుగా "భాసిస్తారు . ఎన్నో పూలమాలలు ఆయనను స్పర్శించి ధన్యతపొందుతున్నాయి .ఆలాగే తనను స్పర్శించి ధన్యత పొందమని " బూటీవాడ మురళిధరుని సందేశం .సృష్టికర్త అయిన తనకే తప్పని రాచరిక పరిస్థితి ,ఫకీర్ స్థితి మీకు ఏలా తప్పుతుందని ఆయన బోధ .

చావడి పేరు గురుతు రాగానే అంగరంగ వైభోగంగా అలనాటి షిర్డి ప్రజలు జరుపుకున్న చావడి ఉత్సవం అనే సాయినాథుని పల్లకీ ఉత్సవం ఈనాటికి భక్తుల మనసులలో నడయాడుతుంది .జాగ్రత్ ,స్వప్న ,సుషుప్తి అవస్థలు దాటి యోగనిద్రలో పవళించి ,సర్వ భక్త జనావళిని కాపాడే ఆ జగన్నాధుని శయనించిన చావడి ప్రదేశం అత్యంత పుణ్యస్థలి .

లేండీవనం -ఈ వనము సాయినాధుడు స్థాపించినది .మానవ జీవితం అన్న తరువాత ఎదో మంచిపని చేయాలి .అది ఇతరులకు ఉపయోగపడేలా ఉండాలి .ఆలా చేయలేకపోయినా చేసేవారికీ సహకరించాలి .

ఈ బోధ ,ఈ భావన సదా మనసులో నింపుకొంటే
శిరిడి సన్నిధి నిత్య అనుభవమే .